GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి : 6 | సంచిక : 291 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం : జూన్-11-2024 | పేజీలు : 3

## తెలుగు కేంద్ర మంత్రులకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు

**టీ మీడియా, జూన్ 10, హైదరాబాద్:**



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి కేంద్ర కేబినెట్ బెర్త్ దక్కించుకున్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమర్, కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు భూపతిరాజు శ్రీనివాసవర్మకు సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రెండు రాష్ట్రాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి, రావాల్సిన నిధులపై శక్తివంచన లేకుండా కృషిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈమేరకు సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. విభజన చట్టంలోని అంశాల అమలు, కేంద్రం నుండి తెలుగు రాష్ట్రాలకు రావాల్సిన నిధులు, పథకాలు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాల్సిందిగా కోరారు.



## ఏపీలో మంత్రివర్గ కూర్పుపై చంద్రబాబు ఫోకస్

### పవన్‌కు ఆ డిప్యూటి సిఎం అవకాశం ..?

**టి మీడియా, జూన్ 10, అమరావతి బ్యూరో:**

ఏపీ మంత్రివర్గ కూర్పుపై చంద్రబాబు ఫోకస్ పెట్టనున్నారు. భారీ మెజార్టీతో గెలిచిన కూటమి సభ్యులతో కలిసి పూర్తిస్థాయిలో కేబినెట్ ఉండేలా కసరత్తు చేయనున్నారు. ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలో ఉన్న వైఎస్ఆర్సీపీని క్లీన్ స్వీప్ చేసింది కూటమి. బీజేపీ,టీడీపీ,జనసేన మూడు పార్టీలు కలిసి మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు గానూ 164 సీట్లను కైవసం చేసుకుంది. దీంతో అటు టీడీపీ, ఇటు జనసేన పార్టీ నాయకుల్లో కొత్త జోష్ కనిపిస్తోంది. ఇప్పటికే కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి రావడంతో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కీలక భూమిక పోషించారు. తమ పార్టీ మద్దతుతో మోదీ ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించారు. అయితే ఢిల్లీ ముఖ్యనేతలతో బిజీబిజీగా గడిపిన చంద్రబాబు ఉండవల్లిలోని తన సొంత నివాసానికి చేరుకోనున్నారు. ఉదయం 9 గంటలకు ఢిల్లీ నుంచి వచ్చారు.ఈ అంశంపై ఇప్పటికే జనసేన అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే పవన్‌తో పాటు బీజేపీ నేతలతోనూ చర్చించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే పవన్‌కళ్యాణ్‌కు డిప్యూటీ సీఎంతో పాటు మరో కీలక మంత్రి పదవి అప్పజప్పే అవకాశాలు మెండుగా


మిగతా 3 లో

# ప్రజలకు కేంద్రంగా ప్రధాని కార్యాలయం

### పీఎంఓ సిబ్బందితో మోదీ

**టీ మీడియా, జూన్ 10, ఢిల్లీ:**

ప్రధాన మంత్రి కార్యాలయం ప్రజల కేంద్రంగా ఉండాలని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఈ కార్యాలయం మోదీ కేంద్రీకృతమైనదిగా ఉండకూదని అన్నారు. దేశ ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన మోడీ.. ఆ తర్వాత జరిగిన ఓ కార్యక్రమంలో పీఎంవో సిబ్బందితో మాట్లాడారు. ఇప్పటి వరకు పీఎంవో కార్యాలయం అధికార కేంద్రంగా ఉండేదని, కానీ ప్రజలకు పీఎంవోగా ఉండాలని విశ్వసిస్తున్నట్లు మోడీ పేర్కొన్నారు. తమకు ఒకటే లక్ష్యం ఉందని, ఈ దేశమే ప్రప్రథమం అన్నారు.ఒకే స్ఫూర్తితో పనిచేస్తున్నామని, 2047 నాటికి వికసిత భారత్ నిర్మించాలని మోడీ సూచించారు. తన జీవితంలోని ప్రతి క్షణం దేశం కోసమేనని పేర్కొన్నారు.మోదీకి మాత్రమే కాకుండా ప్రజల పీఎంవోగా ఉండాలనితాను ఎప్పటినుంచో నమ్ముతున్నానని అన్నారు. "2014కి ముందు ప్రధానమంత్రి కార్యాలయాన్ని అధికార కేంద్రంగా చూసేవారు. అది మోడీది కాదు.. ప్రజల %ాపీఉ% అని నేను ఎప్పుడూ నమ్ముతాను" అని ప్రధాని అన్నారు. ఈ విజయం భారత ప్రభుత్వ ఉద్యోగులు అని, వారు ఒక విజన్ కోసం



తమను తాము అంకితం చేసుకున్నారని ప్రధాన మంత్రి అన్నారు. ఎవరూ చేరుకోని స్థాయికి మన దేశాన్ని తీసుకెళ్ళాలని కోరారు.జూన్ 9న ప్రధాని మోదీ చారిత్రాత్మక మూడోసారి భారత ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. న్యూఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లోని ప్రధానమంత్రి కార్యాలయంలో ఆయనకు ఘనస్వాగతం లభించింది. క్యాంపస్‌లోకి అడుగుపెట్టగానే పీఎంవో సిబ్బంది చప్పట్లతో స్వాగతం పలికారు. మూడోసారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత, రాబోయే సంవత్సరాల్లో మనం ప్రపంచ ప్రమాణాలకు మించి పనిచేయాలని ప్రధాని మోదీ ప్రసంగించారు. అన్ని దేశాల కంటే మన దేశాన్ని ఉన్నతమైన స్థానంలో ఉంచాలన్నారు.

ప్రభుత్వం అంటే కొత్త శక్తి, అంకితభావం, తీర్మానాలు అని ఆయన అన్నారు. భారత ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఈ విజయానికి అర్హులు, ఒక విజన్ కోసం తమను తాము అంకితం చేసుకోవడంలో ఎటువంటి తమ శక్తులను వదిలిపెట్టలేదన్నారు.140 కోట్ల మంది తప్ప నా మనసులో ఎవరూ లేరని, నాకు 140 కోట్ల మంది పౌరులు కాదు, వారు నాకు భగవంతుని స్వరూపం. నేను ప్రభుత్వంలో ఉన్నప్పుడు 140 కోట్ల మంది దేశప్రజలను ఈ విధంగా పూజించినట్లు భావిస్తానని మోడీ వ్యాఖ్యానించారు.

## ప్రధాని మోదీ, చంద్రబాబు, నేనూ అక్కడ చదువుకున్న వాళ్లమే

- తెలంగాణ సమాజాన్ని పునర్నిర్మిస్తాం
- ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవు. అందరూ సూచనలు, సలహాలు ఇవ్వవచ్చు
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో సీఎం

**టీ మీడియా, జూన్ 10, హైద్రాబాద్ బ్యూరో:**

గత పాలనలో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అయ్యాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో సీఎం రేవంత్ చిట్ చాట్ నిర్వహించారు. సర్కార్ బడుల విలువ తెలుసు కాబట్టే విలువ ఇస్తున్నామన్నారు. ప్రధాని మోదీ, చంద్రబాబు, నేను.. మేమంతా ప్రభుత్వ బడుల్లో చదువుకుని ఈ స్థాయికి వచ్చామని రేవంత్ రెడ్డి చెప్పారు. మేము ఈ స్థాయికి రావడానికి కారణం మా తల్లిదండ్రుల కంటే కూడా.. పాఠశాలల్లో చదువులు చెప్పిన గురువులే కారణం అని పేర్కొన్నారు. వందేమాతరం ఫౌండేషన్ కు సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. విద్యకు కేటాయించే నిధుల్లో ఎక్కువ శాతం జీతాలకే వెళ్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ప్రతిభ



కనబరిచిన 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు సీఎం రేవంత్.ప్రభుత్వ పాఠశాలలు ఎవరికి తీసిపోవు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభను చాటుకున్నారని ప్రశంసించారు. సర్కార్ బడుల్లో చదివే విద్యార్థులు.. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లతో పోటీపడి ప్రతిభ చాటినందుకు గర్వపడుతున్నామన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ లు 90శాతం ప్రభుత్వ పాఠశాలల్లో చదుకున్న వారే అని ఆయన చెప్పారు.ప్రభుత్వం పాఠశాలలో చదివే విద్యార్థుల్లో ప్రతిభను స్ఫూర్తిగా తీసుకోవాలి. గత పాలనలో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అయ్యాయి. విద్యార్థులు లేరని బడిని మూసివేస్తున్నారు. టీచర్ లేకపోతే విద్యార్థులు ఎలా వస్తారు? సింగిల్ టీచర్ బడులను సైతం నడిపిస్తాం. ఒక్క విద్యార్థిపై ప్రభుత్వం రూ.80వేలు ఖర్చు చేస్తోంది. మెగా డీఎస్సీతో 11వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన చేస్తాం. దీనికి ప్రత్యేక నిధులు ఇచ్చాం. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ద్వారా విద్యార్థులను బడికి పంపించే భాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలి.మధ్యాహ్న భోజనం చూసే బాధ్యత మహిళా గ్రూప్ లకు ఇచ్చాం. గ్రామీణ పాఠశాలలను బలోపేతం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో సెమీ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేస్తాం. అమ్మఒడి విద్యార్థులకు పాఠశాలగా ఉండాలి. రెసిడెన్షియల్ స్కూల్స్ కారణంగా తల్లిదండ్రులతో పిల్లల సంబంధాలు దెబ్బతింటున్నాయి. త్వరలోనే విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్లు ఏర్పాటు చేస్తాం. తెలంగాణ సమాజాన్ని పునర్నిర్మిస్తాం. ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవు. అందరూ సూచనలు, సలహాలు ఇవ్వొచ్చు. 10/10 తెచ్చుకున్న విద్యార్థులందరి ఉన్నత విద్యకు ప్రభుత్వం సహకరిస్తుంది" అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## ఎన్నికల హామీలను నెరవేర్చే దిశగా మోడీ సర్కార్ అడుగులు

- 3 కోట్ల ఇళ్ల నిర్మాణానికి నిర్ణయం

**టీ మీడియా, జూన్ 10,ఢిల్లీ:**



ముచ్చటగా మూడోసారి దేశ ప్రధానిగా పదవిని చేపట్టిన నరేంద్ర మోడీ సర్కార్ తొలి కేబినేట్ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పలు నిర్ణయాలను తీసుకుంది. బీజేపీ తన మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రధాని ఆవాస్ యోజన పథకం అమలుపై పలు నిర్ణయాలను తీసుకుంది. ఈ పథకం కింద 3 కోట్ల ఇళ్లను నిర్మించాలని మోడీ ప్రభుత్వం 3.0 తొలి కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. ఇలా నిర్మించే కొత్త ఇళ్లకు ఎల్‌పీజీ కనెక్షన్, విద్యుత్ కనెక్షన్, కుళాయి కనెక్షన్లు వంటి సదుపాయాలను కల్పించనున్నారు. దీంతో బీజేపీ ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో మొదటి హామీ నెరవేర్చే దిశగా ప్రధాని మోడీ మంత్రివర్గం నిర్ణయం తీసుకుని మేనిఫెస్టోలోని తొలి హామీని నెరవేర్చింది. అయితే గత 10 సంవత్సరాలలో ప్రధాని ఆవాస్ యోజన పథకంలో సుమారు 4.21 కోట్ల ఇళ్లు నిర్మించబడ్డాయి.పీఎం హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో ప్రమాణ స్వీకారం చేసిన కేబినెట్ మంత్రులు పాల్గొన్నారు. పీఎం హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో అమిత్ షా, సర్బానంద సోనోవాల్, రాజ్‌నాథ్ సింగ్, మనోహర్ లాల్ ఖట్టర్, శివరాజ్ సింగ్, లాలన్ సింగ్ సహా పెద్ద నేతలు పాల్గొన్నారు. ఈరోజు తెల్లవారుజామున.. మోడీ పి ఎంఓకి చేరుకుని.. కిసాన్ సమ్మాన్ నిధికి సంబంధించిన 17వ విడతలో నిధులను విడుదల చేశారు.

### క్యాబినెట్ ప్రధాన నిర్ణయాలు

మోడీ ప్రభుత్వం నిర్మించనున్న 3 కోట్ల కొత్త ఇళ్లలో ఎల్‌పీజీ, విద్యుత్ కనెక్షన్, కుళాయి కనెక్షన్లు కూడా అందుబాటులోకి రానున్నాయి. గతంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద గత 10 సంవత్సరాలలో అర్హులైన పేద కుటుంబాలకు సుమారు 4.21 కోట్ల ఇళ్లు నిర్మించబడ్డాయి. పీఎం ఆవాస్ యోజనకు సంబంధించి నిర్ణయం తీసుకున్నారు. దేశంలో 3 కోట్ల ఇళ్లు నిర్మించాలని మోడీ కేబినెట్ నిర్ణయించింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో

మిగతా 2 లో



## కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ.. అన్ని విషయాలు బయటకు వస్తాయి

- జస్టిస్ చంద్ర ఘోష్

**టి మీడియా, జూన్ 10, హైదరాబాద్:**

తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టుపై జ్యుడీషియల్ విచారణ కొనసాగిస్తోన్న సుప్రీంకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ ఇవాళ మీడియాతో చిట్ చాట్‌లో మాట్లాడారు. విచారణ ప్రారంభమైందని, ఇప్పటికే ప్రాజెక్టును పరిశీలించానని అన్నారు.అన్ని విషయాలు సమీప భవిష్యత్తులో బయటకు వస్తాయని చంద్ర ఘోష్ చెప్పారు. 54 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని విచారిస్తామని తెలిపారు. వాటిలో నష్టపరిహారం అందని ఫిర్యాదులు కూడా ఉన్నాయని అన్నారు. ఏజెన్సీలను పిలుస్తున్నానని వివరించారు.

నిజాలు తెలుసుకునేందుకు అందరి వద్దా ఉన్న సమాచారం తీసుకుంటున్నామని చంద్ర ఘోష్ చెప్పారు. జూన్ 30లోపు విచారణ పూర్తి కాదని, ఇంకా సమయం పడుతుందని అన్నారు. అసలు విషయాలు, నిజాలు తెలుసుకోకుండా పూర్తి నివేదిక ఇవ్వలేనని తెలిపారు. మొన్నటి వరకు ఎన్నికల కోడ్ ఉంది కాబట్టి కొంత ఆలస్యం అవుతుందని అన్నారు.ఏడుగురిని విచారణకు రావాలని ఇవాళ నోటీసులు ఇచ్చామని చంద్ర ఘోష్ తెలిపారు. మంగళవారం 18 మంది విచారణకు రావాలని నోటీసులు ఇచ్చామని చెప్పారు. సాంకేతిక అంశాల విచారణ పూర్తి అయ్యాక.. ఆర్థిక అంశాలపై విచారణ మొదలు అవుతుందని తెలిపారు.

# ఏపీ నుంచి ఫేక్ సీడ్స్

## పత్తి రైతులకు తప్పని గోస

**టీ మీడియా, జూన్ 10, పెద్దపల్లిబ్యూరో :**

ఆరుగాలం శ్రమించే రైతులు నకిలీ విత్తనాలతో కుదేలు అవుతున్నారు. విత్తనాలు వేసినా అవి మొలకెత్తుతాయన్న ఆశ లేదు. కొందరు వ్యాపారుల వల్ల రైతులకు నష్టాలు తప్పడం లేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మారుమూల గ్రామాల రైతులను లక్ష్యంగా పెట్టుకుని నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారు. జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాలో నిషేధిత పత్తి విత్తనాలు అమ్మే ముఠాలు తన కార్యకలాపాలు సాగిస్తున్నారు. విచ్చలవిడిగా నకిలీ విత్తనాలు గ్రామాల్లోకి ఇప్పటికే చేరాయని తెలిసింది. ఈ ముఠాలు చేతిలో పడి గ్రామీణ రైతులు మోసపోతున్నారు. ఏటా ఇదేతంతు జరుగుతున్నా ప్రారంభం దశలో అధికారుల నిఘా కొరవడుతుంది.



### తనిఖీల్లో బయటపడుతున్న వైనం

నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోతున్న తరుణంలో అధికారులు, పోలీసులు తనిఖీలు చేపట్టారు. దీంతో నకిలీ విత్తనాలు భారీ స్థాయిలో బయట పడుతున్నాయి.దుర్షెడ్ గ్రామం వద్ద కరీంనగర్ టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, రూరల్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో గుంటూరు జిల్లా పత్తిపాడు మండలం కోయవారిపాలెం గ్రామానికి చెందిన, ప్రస్తుతం మంచిర్యాల జిల్లా వారం గ్రామంలో నివాసం ఉంటున్న చందు నాగేశ్వరరావు అనే వ్యక్తి నుండి పన్నెండు లక్షల రూపాయల విలువ చేసే 60 కేజీల నకిలీ పత్తి విత్తనాలను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకుని నిందితుడిపై ఐపీసీ సెక్షన్ 420, 3(1) ఆఫ్ సీడ్స్ యాక్ట్, సెక్షన్ 8, 15(1) ఆఫ్ సీడ్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. అలాగే ఉమ్మడి జిల్లాల్లో విక్రయానికి సిద్ధంగా ఉంచిన రూ.15 లక్షల విలువైన 380 కిలోల నకిలీ పత్తి విత్తనాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గతేడాది 12 పీడీయాక్ట్ లు, 35 కేసులు నమోదుచేశామని అధికారులు చెబుతున్నారు.


### గ్రామీణ రైతులే లక్ష్యంగా...

మారుమూల గ్రామాల రైతులను వ్యాపారులు లక్ష్యంగా పెట్టుకుని నకిలీ విత్తనాలు అంటగడుతున్నారు. ప్రారంభ దశ నుంచి వ్యవసాయశాఖ నిఘా లేకపోవడంతో నకిలీ విత్తనాలను విచ్చలవిడిగా విక్రయిస్తున్నారనే ఆరోపణలున్నాయి. టాస్క్ ఫోర్స్ పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు ఏదో చేస్తామని చెప్పినా నకిలీ రాయుళ్ళ ఆగడాలు మాత్రం అంతులేకుండా పోతుంది.

### మూలాలు గాలికొదిలేశారు..

సీజన్‌లో ప్రతి ఏటా ఇదే తంతు జరుగుతుంది. నకిలీ విత్తనాలతో రైతులు బేజారవుతున్నారు. కొంత మంది రైతులు నష్టపోయారు. కేవలం ఎరువులు, సీడ్ దుకాణాల్లో మాత్రమే తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. లాభాపేక్ష కోసం కొంత మంది నకిలీ విత్తనాలను విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా నకిలీ విత్తనాలను

మిగతా 2 లో



## రాజకీయాలకు కేశినేని గుడ్ బై..

**టి మీడియా, జూన్ 10, విజయవాడ:**

సార్వత్రిక ఎన్నికల ముందు టీడీపీని వీడి, వైసీపీలో చేరి, ఎన్నికల్లో సొంత తమ్ముడి చేతిలో ఘోరంగా ఓడిపోయిన విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటన చేశారు. ఇంతటితో తన రాజకీయ ప్రస్థానం ముగిసిందని వెల్లడించారు. అనేక అంశాలను, వివిధ వైపుల నుంచి వచ్చిన ప్రతిస్పందనలను జాగ్రత్తగా గమనించిన మీదట ఇక రాజకీయాలకు స్వస్తి పలుకుతున్నానని తెలిపారు. రెండు పర్యాయాలు విజయవాడ ఎంపీగా ప్రజలకు సేవ చేయడాన్ని తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తానని కేశినేని నాని పేర్కొన్నారు. "విజయవాడ ప్రజల స్థైర్యం, వారి దృఢసంకల్పం నాకు స్ఫూర్తినిస్తాయి. వారి అచంచలమైన మద్దతుకు నేను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. నేను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నప్పటికీ, విజయవాడపై నా అంకితభావం బలంగానే ఉంటుంది. విజయవాడ అభివృద్ధికి నేను చేయగలిగినంత సాయం చేస్తూనే ఉంటాను. ఇప్పుడు నా జీవితంలో మరొక అధ్యాయం మొదలవుతోంది. ఎంతో విలువైన జ్ఞాపకాలను, అమూల్యమైన అనుభవాలను నాతో తీసుకువెళతున్నాను. విజయవాడ అభివృద్ధి కోసం పరితపించే కొత్త ప్రజాప్రతినిధులకు నా శుభాకాంక్షలు. పదేళ్లపాటు సేవలు అందించే అవకాశాన్ని ఇచ్చిన విజయవాడ ప్రజలకు మరొక్కసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను" అంటూ కేశినేని నాని తన ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎన్నికల హామీలను నెరవేర్చే దిశగా మోడీ సర్కార్ అడుగులు

(మొదటిపేజీ తరువాయి...)

ఈ ఇళ్లను నిర్మించనున్నారు.

మంత్రులకు శాఖల కేటాయింపు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదివారం మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. మోదీతో పాటు 72 మంది ఎన్డీయే ఎంపీలు మంత్రులు, రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మోదీ ప్రమాణ స్వీకారం తర్వాత మంత్రుల కేటాయింపుపై రాజకీయ వర్గాల్లో రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. మోదీ మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎవరికి ఏ శాఖ ఇచ్చారు? దీనిపై ఆసక్తి కలిగింది. మోదీ ప్రభుత్వంలో ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు అధికారికంగా ప్రకటించింది.

రాజ్‌నాథ్ -రక్షణశాఖ,అమిత్ షా - హెూమ్ శాఖనిర్మలా సీతారామన్- ఆర్థికశాఖ,నితిన్ గడ్కరీ -రవాణాశాఖ,జేపీ నడ్డా -ఆరోగ్య శాఖ,జైశంకర్ - విదేశాంగశాఖ,మనోహర్‌లాల్ ఖట్టర్-గృహ నిర్మాణశాఖ, పట్టణాభివృద్ధి,శివరాజ్‌సింగ్ చౌహాన్ - వ్యవసాయశాఖ,అశ్వినివైష్ణవ్ - సమాచారశాఖ, రైల్వే శాఖ,జితన్ రామ్ మాంఝీ -చిన్న, మధ్య తరగతి పరిశ్రమల శాఖ,అజయ్, హర్ష్ మల్హోత్రా -రవాణాశాఖ సహాయ మంత్రులుగా,శ్రీపాదనాయక్ పట్టణాభివృద్ధిశాఖ సహాయమంత్రి,సీఆర్ పాటిల్ - జలశక్తి శాఖ,రామ్మోహన్ నాయుడు - పౌర విమానయాన శాఖ,



కుమారస్వామి - భారీ పరిశ్రమల శాఖ,గజేంద్ర సింగ్ షెకావత్ - పర్యాటక, సాంస్కృతిక శాఖ, ధర్మేంద్ర ప్రధాన్ - విద్యాశాఖ,కిరెన్ రిజిజు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ,చిరాగ్ పాశ్వాన్ - క్రీడా శాఖ,సురేష్ గోపి, రావ్ ఇందర్‌జీత్ సింగ్ (సహాయ మంత్రులు),హర్దీప్ సింగ్ పూరి - పెట్రోలియంశాఖ, శ్రీపాద నాయక్ - విద్యుత్ శాఖ,మన్‌సుఖ్ మాండవీయ - కార్మికశాఖ, క్రీడలు, శోభా కరంద్లాజే- చిన్న, మధ్యతరహా సహాయ మంత్రి, జితిన్ రామ్ మాంజీ - చిన్న, మధ్యతరహా శాఖ, సురేష్ గోపి - టూరిజం శాఖ, పీయూష్ గోయల్ - వాణిజ్యం,గిరిరాజ్ సింగ్- జౌళిశాఖ, మాండవియా - కార్మిక శాఖ, శర్బానంద సోనోవాల్- షిప్పింగ్,రవనీత్ బిట్టు - మైనార్టీ వ్యవహారాల సహాయమంత్రి, కిషన్‌రెడ్డి -బొగ్గు, గనుల శాఖ,బండి సంజయ్ - హెూంశాఖ సహాయమంత్రి, శ్రీనివాసవర్మ - ఉక్కు, భారీ పరిశ్రమల సహాయమంత్రి, రాజీవ్ రంజన్ సింగ్ - పంచాయతీ, ఫిషరిష్, పెమ్మసాని చంద్రశేఖర్ - : గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ సహాయ శాఖ మంత్రి, ప్రహ్లాద జోషి - రెన్యూవబుల్ ఎనర్జీ, అన్నపూర్ణ దేవి - మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి,వీరేంద్ర కుమార్ - సామాజిక న్యాయం, సాధికారతశాఖ, రాజ్‌నాథ్ -రక్షణశాఖ, అమిత్ షా - హెూమ్ శాఖ, నిర్మలా సీతారామన్- ఆర్థికశాఖ, నితిన్ గడ్కరీ -రవాణాశాఖ, జేపీ నడ్డా -ఆరోగ్య శాఖ, జైశంకర్ - విదేశాంగశాఖ, మనోహర్‌లాల్ ఖట్టర్-గృహ నిర్మాణశాఖ, పట్టణాభివృద్ధి, శివరాజ్‌సింగ్ చౌహాన్ - వ్యవసాయశాఖ, అశ్వినివైష్ణవ్ -సమాచారశాఖ, రైల్వే శాఖ,జితన్ రామ్ మాంఝీ -చిన్న, మధ్య తరగతి పరిశ్రమల శాఖ,అజయ్, హర్ష్ మల్హోత్రా -రవాణాశాఖ సహాయ మంత్రులుగా,శ్రీపాదనాయక్ -పట్టణాభివృద్ధిశాఖ సహాయమంత్రి,సీఆర్ పాటిల్ - జలశక్తి శాఖ,రామ్మోహన్ నాయుడు - పౌర విమానయాన శాఖ,కుమారస్వామి - భారీ పరిశ్రమల శాఖ,గజేంద్ర సింగ్ షెకావత్ - పర్యాటక, సాంస్కృతిక శాఖ,ధర్మేంద్ర ప్రధాన్ - విద్యాశాఖ,కిరెన్ రిజిజు - పార్లమెంటరీ వ్యవహారాల శాఖ, చిరాగ్ పాశ్వాన్ - క్రీడా శాఖ, సురేష్ గోపి, రావ్ ఇందర్‌జీత్ సింగ్ (సహాయ మంత్రులు), హర్దీప్ సింగ్ పూరి - పెట్రోలియంశాఖ, శ్రీపాద నాయక్ - విద్యుత్ శాఖ, మన్‌సుఖ్ మాండవీయ - కార్మికశాఖ, క్రీడలు, శోభా కరంద్లాజే - చిన్న, మధ్యతరహా సహాయ మంత్రి, జితిన్ రామ్ మాంజీ - చిన్న, మధ్యతరహా శాఖ, సురేష్ గోపి - టూరిజం శాఖ,పీయూష్ గోయల్ %- వాణిజ్యం, గిరిరాజ్ సింగ్- జౌళిశాఖ, మాండవియా - కార్మిక శాఖ, శర్బానంద సోనోవాల్ - షిప్పింగ్, రవనీత్ బిట్టు - మైనార్టీ వ్యవహారాల సహాయమంత్రి, కిషన్‌రెడ్డి -బొగ్గు, గనుల శాఖ, బండి సంజయ్ - హెూంశాఖ సహాయమంత్రి, శ్రీనివాసవర్మ - ఉక్కు, భారీ పరిశ్రమల సహాయమంత్రి, రాజీవ్ రంజన్ సింగ్ - పంచాయతీ, ఫిషరిష్,పెమ్మసాని చంద్రశేఖర్ - : గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ సహాయ శాఖ మంత్రి, ప్రహ్లాద జోషి - రెన్యూవబుల్ ఎనర్జీ,అ న్నపూర్ణ దేవి - మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి, వీరేంద్ర కుమార్ - సామాజిక న్యాయం, సాధికారత శాఖ.

## మూడోసారి విజయం పట్ల మిఠాయిల పంపిణీ

**టీ మీడియా, జూన్10,గోదావరిఖని ప్రతినిధి:**



దేశ ప్రధాని నరేంద్ర మోడీ వరుసగా మూడోసారి గెలుపొందడం పట్ల గోదావరిఖని భాజపా నాయకులు సోమారపు అరుణ్ కుమార్, లావణ్యలు సోమవారం సంబరాలు చేపట్టారు. పట్టణంలో భాజపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున సంబరాల్లో భాగంగా బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాజపా నాయకులు సోమారపు అరుణ్ కుమార్ ,లావణ్యలు మాట్లాడుతూ ప్రజలు సమర్థవంతమైన నాయకున్ని ఎన్నుకున్నారని, మన పెద్దపెల్లి జిల్లాలో కూడా సుమారు మూడు లక్షల పైన ఓట్లు వేసి భాజపాపై ఉన్న నమ్మకాన్ని చూపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాజాపాకు ఓటరు దేవుళ్ళు ఓటు వేసి మంచి నాయకున్ని ఎన్నుకున్నారని అన్నారు. రాష్ట్రంలో బిజెపికి 8 మంది ఎమ్మెల్యేలను ప్రజలు ఎన్నుకోవడం శుభసూచికం అన్నారు. రెండు కేంద్ర మంత్రి పదవులు లభించాయన్నారు. తద్వారా రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి అధికారం చేపడుతుందని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సునీల్, సురేందర్, అశోక్, సతీష్ యాదవ్, బండారి శ్యాం, కృష్ణ, శంకర్, శివకుమార్, సంపత్, సహారా సతీష్, మేడిరాజు, శ్రీనివాస్, కుమారస్వామి, అన్వేష్ కుమార్, సుధీర్, శివ, శ్రావణ్, రాజ్ కుమార్, రవి, కృష్ణ, మంగళ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి బీజేపీ

- శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయ్యగారు ప్రభాకర్ రెడ్డి, జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాముకి స్వీట్లు పంపిణీ

**టీ మీడియా, జూన్ 10, వనపర్తి బ్యూరో :**

నరేంద్ర మోడీ మూడవ సారి ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో బిజెపి శ్రేణులు బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బచ్చురాము మాట్లాడుతూ భవిష్యత్ లో తెలంగాణాలో బీజేపీ బలపడి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిదంగా రాబోయే ఐదేళ్లలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉండడంవల్ల తెలంగాణా మరింత అభివృద్ధి జరగబోతుందని, వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ పాలన కొనసాగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి



కేంద్రమంత్రి పదవి అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ని బలోపేతం చేసినందుకు బండి సంజయ్ కి కేంద్ర మంత్రి బాధ్యతను అప్పజెప్పడం తెలంగాణ రాష్ట్రానికి బలోపేతం చేయడానికి నరేంద్ర మోడీ రాష్ట్రానికి రెండు కేంద్ర మంత్రి పదవి ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను తీసుకువెళ్లాలని వనపర్తి పట్టణ అధ్యక్షుడు నాయకులకు కార్యకర్తలకు బూత్ అధ్యక్షులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, బిజెపి రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ ఏ సీతారాములు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి, సుమిత్రమ్మ, విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బిజెపి రామన్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, జిల్లా బిజెపి మహిళా అధ్యక్షురాలు అశ్విని రాధా పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు

**టీ మీడియా, జూన్ 10, మహానంది:**

మహానంది మండలం గాజులపల్లె గ్రామం ఎస్సీ కాలనీలో ప్రముఖ సినీ నటుడు తెలుగుదేశం పార్టీ నాయకుడు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల బాలకృష్ణ అభిమాన సంఘం టౌన్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం బాలకృష్ణ వీరా అభిమాని మేకల హరికృష్ణ ఆధ్వర్యంలో 200 మందికి అల్పాహారం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నటన రంగంలో, రాజకీయ రంగంలో, సేవా రంగంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని,ఆయన అభిమానులుగా మేము గర్వపడుతున్నామన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ దేవుని ప్రార్థిస్తున్నామని,బాలయ్య బాబు పుట్టినరోజు వేడుకను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జంబూలయ్య, మోహన్, వెంకరమణ,వెంకీ, హనుమంతు, శివ,రవి,అంజి, అశోక్,సర్వ మోహన్, సింహాద్రి పాల్గొన్నారు.




## మానవత్వం చాటుకున్న యువత

- అధికారులు విస్మరించిన మానవత్వం నడిపించింది..

**టీ మీడియా, జూన్ 10, మహానంది:**

నంద్యాల- గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల్ల అడవి ప్రాంతంలోని బోగద దిమ్మెల సమీపంలోని మలుపుల వద్ద ద్రాక్ష లోడు గల మీని లారీ ఆదివారం బోల్తాపడిన విషయం తెలిసిందే. ఆ ద్రాక్ష లోడు వద్ద కాపలా ఉండి వారు నానా అవస్థలు పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన యువకులు హరి నాథ్ గౌడ్,పోలూరి మధు ద్విచక్ర వాహనాలపై భోజనాలు అందించి వారికి సహకారంగా నిలిచారు.నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల్ల అడవి ప్రాంతంలో ప్రమాదాలు జరిగినప్పుడు పోలీసు, రెవెన్యూ, రహదారుల భవనాల శాఖ వారు సహకరించాల్సింది ఉంది. అయితే ఈ నల్లమల అడవి ప్రాంతంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరిగిన గాని, కనీసం ప్రమాదాల్లో కనీసం మంచినీరు కూడా, అందించలేక పోతున్న పరిస్థితులు ఎన్నో ఉన్నాయి. గంటల కొద్ది ట్రాఫిక్ జాముల్లో రేయి పగలు అక్కడే దారి మధ్యలో ఇరుక్కుని పోయినా కూడా, పట్టించుకున్నట్లు దాఖలాలు లేవు. ఈ ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు, సంబంధిత అధికారులు కచ్చితమైననటువంటి ఆదేశాలు ఇచ్చి, ప్రమాదాలు జరిగినప్పుడు, వారిని ఆదుకునేలా చర్యలు చేపట్టాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



## పెండింగ్ అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలి

- కలెక్టర్ తో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి భేటీ

**టీ మీడియా, జూన్ 10, వనపర్తి బ్యూరో :**

నియోజకవర్గంలో గతంలో మంజూరు అయిన పెండింగ్ అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి జిల్లా కలెక్టర్కు మాజీ మంత్రి విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బి.ఆర్.ఎస్ ప్రజాప్రతినిదులతో కలసి నియోజకవర్గంలో వివిధ మండలాలలో జిల్లా కేంద్రములో గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు నిధులు మంజూరి ఉండి ఆగిపోయాయని ఇట్టి పనులను వెంటనే చేపట్టాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.జేఎన్టీయు ఇంజనీరింగ్ కాలేజీకోసం5కోట్లుమొదటివిడత,రెండో విడత 32కోట్లు మంజూరి వున్నాయి వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు .జిల్లా కేంద్రంలో బైపాసు రోడ్ పనులు ప్రారంభించాలి.అగ్రికల్చర్ కాలేజీ ఒక కోటి 50లక్షలు మంజూరు ఉన్నాయి వెంటనే చేపట్టాలని,వనపర్తి పెబ్బేరు రోడ్ 9కి.మీ ప్రారంభించాలి. పాలిటెక్నిక్,నూతనహాస్టల్స్,ప్యాలెస్ ఆధునీకరణచిట్యాల, పీర్లగుట్ట డబల్ బెడ్ రూమ్స్ దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలని,ఎస్.టి సబ్ ప్లాన్ రోడ్స్ పూర్తి చేయాలని,అసంపూర్తిగా ఉన్న రోడ్ విస్తరణ పాలిటెక్నిక్ నుండి రామాలయం వరకు చేపట్టాలి.ఎస్డిఎఫ్ నిధులలో 5కోట్లు మాత్రమే ఖర్చు జరిగింది మిగతా 15కోట్లు నిధులు పనుల కోసం ప్రారంభించాలి.పెబ్బేరు స్టేడియం పనులు ప్రారంభించాలి. టౌన్ హాల్ మిగతా పనులు పూర్తిచేసి ప్రారంభించాలి. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వెసైడ్ మార్కెట్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలి.33/11కేవిమెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి. డ్రైనేజీలు,పోల్స్ పెబ్బేరు పట్టణంలో మార్చాలి.రోడ్లవిస్తరణలో ఇళ్ళు కోల్పోయిన వారికి ప్లాట్లు కేటాయించాలి.పెబ్బేరు నందు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలి.అమృత్ సంబంధిత పనులు ప్రారంభించాలి. పై అభివృద్ధి పనులు గూర్చి వివరించారు.ప్రజాప్రతినిధులు తమ సమస్యలన్నీ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సావధానంగా విన్న కలెక్టర్ గతములో ప్రారంభం అయిన పనుల పట్ల పూర్తి అవగాహన ఉన్నందున పెండింగ్ పనుల ప్రారంభానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఛైర్మెన్ గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్, జెడ్పీటీసీ లు పద్మ వెంకటేష్,రఘుపత్తిరెడ్డి,ఎంపీపీ లు శ్రీధర్ రెడ్డి, సేనాపతి, మున్సిపల్ ఛైర్మన్ ఎద్దుల.కరుణశ్రీ,వైస్ ఛైర్మన్ కర్రేస్వామి,మాజీ మార్కెట్ ఛైర్మన్లు పి.రమేష్ గౌడ్, లక్ష్మారెడ్డి,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ పాల్గొన్నారు.

# ఏపీ నుంచి ఫేక్ సీడ్స్

(మొదటిపేజీ తరువాయి...)

నిల్వ చేసి విక్రయిస్తున్నారు. అయితే ఈ నకిలీ విత్తనాలు బేజారు తగ్గించడానికి మూలాలు మాత్రం అధికారులు అన్వేషించడ లేదు.

### ఏపీ నుంచి దిగుమతి...

ఆంధ్రప్రదేశ్ నుంచి ఇక్కడకు నకిలీ విత్తనాలు దిగుమతి అవుతున్నాయి. గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు చెందిన వారు కీలకపాత్ర పోషిస్తున్నట్లు అధికారుల విచారణలో తేలుతోంది. ఉమ్మడి జిల్లాలో పట్టుబడిన వ్యాపారులు ఆ మూడు జిల్లాలకు చెందిన వారిగా అధికారులు గుర్తించారు. వీరంతా గ్రామాల్లో కొందరికి డబ్బులు ఆశ చూపి నేరుగా రైతులకు నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. గ్రామాల్లోకి నకిలీ విత్తనాలను ఆంధ్ర నుంచి భారీగా డంప్ చేస్తున్నట్లు తెలుస్తోంది.



### విభిన్న రకాల కంపినీల విత్తనాలు వినియోగించాలి : కలెక్టర్

సాగు కోసం విభిన్న రకాల కంపెనీల పత్తి విత్తనాలను వినియోగించాలని, ఒకే రకంగా ఆధారపడితే నకిలీ బెడద ఎక్కువగా ఉంటుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కరీంనగర్ లోని గాంధీ రోడ్ లో విత్తనాలు, పురుగుమందుల దుకాణాలను ఇటీవల తనిఖీ చేశారు. క్షుణ్ణంగా పరిశీలించారు. లైసెన్సులు కలిగిన వ్యాపారుల వద్దే విత్తనాలు, పురుగు మందులను కొనుగోలు చేయాలన్నారు. నకిలీ విత్తనాలను విక్రయిస్తే సహించేది లేదని, ఎవరైనా విక్రయించినా, సరఫరా చేసినా వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు



## చిన్నారెడ్డి మిత్రుడి భార్యను పరామర్శించిన ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, జూన్ 10, వనపర్తి బ్యూరో :**

హైదరాబాద్ యశోద హాస్పిటల్లో అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఏఐసిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పరామర్శించడం జరిగింది.వారితో మాట్లాడి వివరాలు తెలుసుకొని వారికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రాగి అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ బీజేపీ నాయకుల భూ కబ్జా అక్రమాలపై ధర్నా

**టీ మీడియా, జూన్ 10, అమరచింత ప్రతినిధి :**

వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బీజేపీ నాయకుల భూ కబ్జా అక్రమాలపై తెలంగాణ రాష్ట్ర చైర్మన్ గీతా సేల్ డిపార్ట్మెంట్ కేశం నాగరాజ్ గౌడ్ ప్రింట్ ప్రెస్ మీట్ నిర్వహించే మీడియా విలేకరుల సమావేశంలో ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ కి వివరణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ మక్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజు యాదవ్, ఆత్మకూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయచూరు పరమేష్ , ఆత్మకూరు మండలం పట్టణ ముఖ్య నాయకులు ఆత్మకూరు మున్సిపాలిటీ పురపాలక సంఘం కార్యాలయంలో ధర్నా నిర్వహించడం జరిగింది.

## పిహెచ్‌సిలో డిప్యూటి డిఎంహెచ్ఓ తనిఖీ

**టీ మీడియా, జూన్ 10:వెల్గటూర్ :**



మండల కేంద్రంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మిక తనికి చేసిన జిల్లా డి ఎం హెచ్ ఓ.శ్రీనివాస్ రావు,డ్రగ్స్ రూంలో మెడిసిన్ తనకి చేసి ల్యాబ్ రూమ్ పరిశీలించి రికార్డ్ లను పర్షిలించారు.చికిత్స కోసం హాస్పటల్ కి వచ్చిన పేషంట్ లను పర్శిలించి మందులు పంపిణి చేశారు.ఈసందర్బంగా డప్యూటీ డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూడాలని నీరు నిల్వ ఉన్నట్లు అయితే దోమలు వుంటాయని దోమ కాటు ధ్వార డెంగ్యూ జ్వరం, మలేరియా జ్వరం వచ్చే అవకాశాలు వుంటాయని, నీరు నిల్వ లేకుండ జాగ్రత్తలు పాటించాలని,వాతావరణం మార్పుల వాళ్ళ త్రాగు నీరు మారడం వల్ల విరోచనాలు వాంతులు అయ్యో అవకాశాలు ఉన్నాయని కాచి వాడబోసిన నీటినే త్రాగాలని అన్నారు.అలాగే రాబిట్ కాటుకు వ్యాక్షిన్లు అన్ని ప్రాథమిక కేంద్రలాల్లో అందు బాటులో ఉన్నాయని వైద్య సిబ్బంది ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. హాస్పటల్ సిబ్బందితో మాట్లాడుతూ సీజన్ లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక కేంద్రం డా శ్రావణ్ కుమార్ సి హెచ్ ఓ పి జగన్నాధం, హెల్త్ సూపర్ వైజర్ చంద్రలీల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన జార్కండ్ మాజీ సీఎం భార్య



**టి మీడియా, జూన్ 10, జార్కండ్ :**

మాజీ ముఖ్యమంత్రి, జేఎంఎం పార్టీ అధ్యక్షుడు హేమంత్ సోరెన్ సతీమణి కల్పనా సోరెన్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. జార?ండ్ స్పీకర్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికలతోపాటు జార?ండ్‌లోని గంధే అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కల్పనా సోరెన్ విజయం సాధించారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం ఆమె ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమయ్యేందుకు తమకు చాలా తక్కువ సమయం ఉందని అన్నారు. జార?ండ్ ప్రజలు తమపై అమితమైన ప్రేమాభిమానాలు చూపిస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల కోసం మహాకూటమి పార్టీలోని ప్రతి కార్యకర్త తమవంతు బాధ్యత నిర్వహిస్తారని చెప్పారు. కల్పనా సోరెన్ ప్రమాణస్వీకార కార్యక్రమం జార?ండ్ సీఎం చంపాయ్ సోరెన్ సమక్షంలో జరిగింది. ఓ అవినీతి కేసులో జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. దాంతో చంపాయ్ సోరెన్ జార?ండ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు కల్పనా సోరెన్‌ను జేఎంఎం స్టార్ క్యాంపెయినర్‌గా కల్పనా సోరెన్‌ను సిద్ధం చేస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం విజయం సాధిస్తే కల్పనా సోరెన్‌ను ముఖ్యమంత్రిని చేసే దిశగా ఆ పార్టీ పావులు కదుపుతున్నట్లుగా తెలుస్తున్నది. కాగా ఇవాళ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం కల్పనా సోరెన్ తన పక్కనే ఉన్న సీఎం చంపాయ్ సోరెన్ కాళ్లకు నమస్కరించారు. పెద్దలపట్ల తనకు ఉన్న గౌరవాన్ని చాటుకున్నారు.

# వచ్చే 5 రోజులు ఈదురు గాలుతో కూడిన భారీ వర్షాలు


## ఎల్లో అలర్ట్ జారీ



**టి మీడియా, జూన్ 10,హైదరాబాద్:**

దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఈ క్రమంలో వచ్చే ఐదు రోజులు పలు రాష్ట్రాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కేంద్ర వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. సోమ, మంగళవారాల్లో దక్షిణ మహారాష్ట్ర, తెలంగాణ, ఉత్తర కర్ణాటక, దక్షిణ ఛత్తీస్‌గఢ్, దక్షిణ ఒడిశాతో పాటు కోస్తా ఆంధ్రలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ముంబై, తెలంగాణతో సహా మహారాష్ట్రలో కొన్ని ప్రాంతాలకు వర్ష సూచన చేసింది. ముంబయి, మరఠ్వాడా, కొంకణ్ గోవా, మధ్య కర్ణాటక, కేరళ, లక్షద్వీప్‌లలో ఉరుములు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురువనున్నట్లు అంచనా వేసింది. మరోవైపు కోస్తాంధ్రా, రాయలసీమ, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరిలలో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు స్పష్టం చేసింది. దీంతో రానున్న 5 రోజుల్లో అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, బెంగాల్, సిక్కింలలో ఉరుములు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వెదర్ రిపోర్ట్ తెలిపింది. వర్షాల నేపథ్యంలో కేరళలోని పతనంతిట్ట, కోజికోడ్, వాయనాడ్, కన్నూర్, కాసరగోడ్ జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మరో ఎనిమిది జిల్లాలకు అంటే తిరువనంతపురం, కొల్లాం, అలప్పుజా, కొట్టాయం, ఇడుక్కి, ఎర్నాకులం, త్రిసూర్, మలప్పురం జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలంగాణకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. దీంతో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. అత్యవసర పరిస్థితుల్లో 040-21111111, 9001136675 నంబర్లను సంప్రదించాలని అధికారులు సూచించారు. యాదాద్రి-భువనగిరి, మల్కాజ్‌గిరి, ఖమ్మం, మహబూబాబాద్, నారాయణ్‌పేట్, సంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలతో పాటు గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నట్టు హెచ్చరించింది.




# ఏఎస్ఐకి బాలచంద్రుడికి ఎస్ఐగా పదోన్నతి

**టీ మీడియా, జూన్ 10, మహానంది:**

మహానంది పోలీస్ స్టేషన్ లో ఏ.ఎస్.ఐగా విధులు నిర్వహిస్తున్న బాలచంద్రుడు కు ప్రజలకు చేసిన సేవలు, విధినిర్వహణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఆయన సేవలకు గుర్తింపుగా ఎస్.ఐ గాపదోన్నతి పొందారు. సోమవారం పోలీసు ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు ఎస్సైగా పదోన్నతి ఇచ్చారు.ఈయన గత రెండు సంవత్సరాలుగా మహానంది పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు.ఎస్ఐగా పదోన్నతి పొందిన బాలచంద్రుడు కు, మహానంది స్టేషన్ సిబ్బంది అభినందించారు.




# అసంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ - ఆరోగ్య సమాచార సేకరణ

**టీ మీడియా, జూన్ 10, వనపర్తి బ్యూరో :**

జిల్లా ప్రోగ్రాం అధికారి రామచంద్రరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమావేశ మందిరం నందు పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఎమ్ ఎల్ హెచ్ పి లకు, ఏ ఎన్ ఎం లకు, డాటా ఎంట్రీ ఆపరేటర్ కు ఎన్ సి డి కార్యక్రమం నందు నిర్వహిస్తున్న స్క్రీనింగ్ గురించి సమీక్ష నిర్వహించడం జరిగింది. ఏఎన్ఎంలు వారికి నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఆశాల సహకారంతో 30 సంవత్సరాలు దాటిన వారందరికీ అసంక్రమిక వ్యాధుల గురించి స్క్రీనింగ్ నిర్వహించాలని, అందరికీ ఆబాకార్డులు జనరేట్ చేయాలని, ఎం ఎల్ హెచ్ పి లు వారి పరిధిలోని ఎన్సిడి మందులు వాడుతున్న వారందరినీ ప్రతి నెలా ఫాలో అప్ చేసి ట్రీట్మెంట్ పెట్టాలని ఆదేశించడం జరిగింది. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ప్రతినెల 10% జనాభాను లక్ష్యంగా నిర్దేశించుకుని 30 సంవత్సరాలు దాటిన వారందరికీ స్క్రీనింగ్ చేయాలని సూచించడం జరిగింది. తదనంతరం వారికి రీ ఓరియంటేషన్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్ కొండ, జిల్లా ఎన్సిడి డాటా ఎంట్రీ ఆపరేటర్ అశోక్, పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్లు సుబ్బలక్ష్మి సూర్యనారాయణ సహకరించడం జరిగింది.



# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన అధికారులు

**టీ మీడియా, జూన్ 10, మహానంది:**

శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచిన బుడ్డా రాజశేఖర్ రెడ్డిని మహానంది మండల అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం వేల్పనూరులోని ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ఈఓఆర్డి శివ నాగజ్యోతి, ఎంఈఓ రామసుబ్బయ్య శాలువాతో సన్మానించి,పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు,జూనియర్ అసిస్టెంట్ హేమశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# 33 డివిజన్లో స్వచ్ఛ కార్యక్రమం

**టీ మీడియా,జూన్10, గోదావరిఖని ప్రతినిధి:**

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్లో ఫైవ్ ఇంక్లైన్ కాలనీ ప్రధాన నాలాలో చెత్త చెదారం మట్టి పేరుకుపోవడంతో దోమలు, దుర్వాసన వస్తుందని బస్తీ వాసులు కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ దృష్టికి తీసుకువచ్చారని, వెంటనే స్పందించి రామగుండం మున్సిపల్ సిబ్బందితో చెత్తాచెదారం మట్టి తొలగింపు కార్యక్రమం సోమవారం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ డివిజన్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా బాధ్యతతో, ప్రధాన నాళాలో మట్టి తొలగింపు కార్యక్రమం చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతూ ప్రజలకు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ సహాయ, సహకారాలతో ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు సహకారాలతో పాటు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి రామగుండం మున్సిపల్ అధికారులకు, సూపర్వైజర్, సిబ్బందికి డివిజన్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.



# చంద్రబాబుకు కొత్త కాన్వాయ్ సిద్ధం

- టయోటా కంపెనీకి చెందిన వాహనాలు
- రెండు వాహనాలలో జామర్లు
- 393 నెంబర్ కేటాయింపు

**టీ మీడియా,జూన్10,అమరావతి:**

టిడిపి అధినేత చంద్రబాబు ఈ నెల 12న ఎపి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన కోసం నూతన కాన్వాయ్ ను సిద్ధం చేశారు.. తాడేపల్లిలోని ఇంటెలిజెన్స్ కార్యాలయం వద్ద మొత్తం 11 వాహనాలను అధికారులు ఉంచారు.. ఇందులో రెండింటిని సిగ్నల్ జామర్ కోసం కేటాయించారు. టయోటా కంపెనీకి చెందిన నలుపు రంగు వాహనాలకు 393 నెంబర్లు వేశారు. వాటిని చంద్రబాబు కాన్వాయ్ లో వినియోగించనున్నట్లు అధికారులు చెప్పారు.



# రోడ్డుప్రమాదంలో ఒకరు మృతి, ఇద్దరి పరిస్థితి విషమం

- రోడ్డుపై బైఠాయించి నిరసన

**టీ మీడియా,జూన్10, అక్కన్నపేట :**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని అక్కన్నపేట మండల కేంద్రంలో ఈ ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, ఇద్దరికి తీవ్రగాయాలు కాగా.. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.పంతులు తండాకు చెందిన కరంత్తోతు కవిత, స్వరూప, రాజు జీవనోపాధి నిమిత్తం కూలీ పనికి బైక్ పై వెళుతుండగా.. ఎదురుగా వస్తున్న ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొట్టడంతో కవిత అక్కడికక్కడే మృతిచెందగా.. భార్యాభర్తలు రాజు, స్వరూప ల పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రికి తరలించారు.తమకు న్యాయం చేయాలంటూ గిరిజన సంఘాలు రెండు గంటలపాటు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి శాంతింపజేశారు. అనంతరం మృతదేహాన్ని హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.



## జిల్లాలో జోరుగా మట్టి దందా.!

**టీ మీడియా,జూన్ 10, పెద్దపల్లి:**

పెద్దపల్లి జిల్లాలో మట్టి మాఫియా మంథని, రామగుండం నియోజకవర్గాల్లో చెరువులను దక్కించుకున్న ఇటుక బట్టీల యజమానులు అనుమతులకు మించి మట్టి తీసి చెరువులను కొల్లగొడుతున్నారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటి ఆధ్యక్షులు మద్దెల దినేష్ సోమవారం జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు.రాజకీయ అండదండలతో మట్టి దందాకు పాల్పడుతున్న ఇటుకబట్టిల మాఫీయాపై పిడి యాక్ట్ అమలు చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ని మద్దెల దినేష్ కోరారు.


# రక్తదాతప్రాణదాత

- జాతీయస్థాయి అవార్డులకు దరఖాస్తులకు ఆహ్వానం

**టీ మీడియా, జూన్10, గోదావరిఖని ప్రతినిధి:**



జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, రక్తదాతలకు రక్తదాత. ప్రాణదాత జాతీయ స్థాయి అవార్డులను అందించడం జరుగుతుంది అని. పురుషులు సుమారుగా 20, సార్లు ,మహిళలు 10,సార్లు పైన రక్తం ఇచ్చిన దాతలు ఈ అవార్డుకు దరఖా చేసుకోవాలని. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు ఈనెల 16లోపు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 8977748838 నంబర్లును సంప్రదించగలరని డా, సురభి శ్రీధర్ పేర్కొన్నారు.



## నివాళులు అర్పించిన రావుల

**టీ మీడియా, జూన్ 10, వనపర్తి బ్యూరో :**

మాజీ మంత్రి తలసాని.శ్రీనివాసయాదవ్ సోదరుడు తలసాని.శంకర్ యాదవ్ రాత్రి అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ ఎం.పి,రాష్ట్ర బి.ఆర్.ఎస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి రావుల చంద్రశేఖరరెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ తలసాని కుటుంబంతో తనక అత్యంతానుబంధం ఉంది అని శంకర్ యాదవ్ తనకు సొంత తమ్ముడులాంటి వాడని అన్నారు.తలసాని.శ్రీనివాసయాదవ్ కి ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు.వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. రావుల వెంట జెడ్పీటీసీ భీమన్న,దొడ్ల.రాములు తదితరులు ఉన్నారు.

# ఏపీలో మంత్రివర్గ కూర్పుపై చంద్రబాబు ఫోకస్

(మొదటిపేజీ తరువాయి...)

కనిపిస్తున్నాయని పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది. ఆయన సినిమా పరిశ్రమకు చెందిన వ్యక్తి కావడంతో ఏపీలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషిచేసేందుకు సినిమాటోగ్రఫీ శాఖను కేటాయించనున్నట్లు కూడా ఓవర్గం నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. అలాగే సామాజిక సమీకరణాలు, సీనియర్లు, మహిళలతో పాటు పార్టీకి నిబద్ధతగా ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సమాచారం. దీంతో పాటు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన వారిలోనూ పలువురికి మంత్రి పదవి కేటాయించే ఆలోచనలో అధినేత ఉన్నట్లు తెలుస్తోంది. ఇవన్నీ ఎలా ఉన్నా భారీగా ఎమ్మెల్యేలు గెలుపొందడంతో కేబినెట్ కూర్పు కత్తిమీద సాములా మారిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా అసంతృప్తులను శాంతింపజేసి, సీనియర్లకు హోదా కల్పించి, సామాజిక సమీకరణాలను బ్యాలెన్స్ చేస్తూ, అటు జనసేన, ఇటు బీజేపీ పార్టీలతో సమన్వయం చేసుకుంటూ కేబినెట్ ఎంపిక చేపట్టాల్సిన అవసరం ఉంటుంది. మరి ఎవరికి ఏశాఖలు వరిస్తాయో తెలియాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసేవరకు వేచి చూడాల్సిందే.